మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగారెడ్డి సంపుటి : 14 సంచిక :27 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 02-07-2025 పేజీలు :8 వెల : 3 రూ



మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగారెడ్డి సంపుటి : 14 సంచిక :27 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 02-07-2025 పేజీలు :8 వెల : 3 రూ





తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడిగా ఏబీవీపీ సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మన్నగూడలో జరిగే సన్మాన సభలో రాంచందర్ రావును అధ్యక్షుడిగా సంస్థాగత ఎన్నికల అధికారి శోభ కరండ్లాజే ప్రకటించారు. ఈ నేపథ్యంలో మన్నేడలో ఏర్పాటు చేసిన స్మాన సభకు భారీ కార్యకర్తలు, అభిమానులు చేరుకున్నారు. వీరితో పాటు తెలంగాణ కీలక బీజేపీ నేతలు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు హాజరయ్యారు. ఈ క్రమంలో ర్యాలీగా కార్యకర్తలతో కలిసి వేద కన్వెన్షన్ కు చేరుకున్న నూతన అధ్యక్షుడు రాంచందర్ రావుకు కేంద్రమంత్రలు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కు ఘన స్వాగతం పలికారు. నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు. కాసేపట్లో సంస్థాగత ఎన్నికల అధికారి శోభ కరండ్లాజే తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రాంచందర్ రావును ప్రకటించనున్నారు.

మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ మాధవ్ పేరును పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధవ్.. గతంలో శాసన మండలిలో బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు. ఆర్ఎస్ఎస్, బీజేవైఎంలో బాధ్యతలు నిర్వర్తించారు.

## బివి పట్టాభిరామ్ కన్నుమూత..!




ప్రఖ్యాత హిప్నాటిస్ట్, సైకాలజిస్ట్, వ్యక్తిత్వవికాస నిపుణులు డాక్టర్ పట్టాభి రామ్ (75) గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం (జూన్ 30) రాత్రి 9.45 గంటలకు గుండెపోటుతో తుది శ్వాస విడిచారు. ఇంద్రజాలకుడిగా (మెజీషియన్) తన ప్రయాణాన్ని ప్రారంభించి, కెరీర్‌లో అంచలంచెలుగా ఎదిగారు. ఆయన తన జీవితకాలంలో అనేక బెస్ట్ సెల్లింగ్ మోటివేషనల్ పుస్తకాలను రచించారు.





## పాశమైలారం బాధితుల పరామర్శ..

సంగారెడ్డి, జులై 01: పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి ఫార్మా కంపెనీలో సోమవారం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 46 మంది మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడి.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పలువురి ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనలో బాధిత కుటుంబాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. అనంతరం తన ఎక్స్ ఖాతా వేదికగా సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు.పాశమైలారం పారిశ్రామిక వాడ విషాద ఘటనలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను స్వయంగా కలిసి, వారి ఆవేదనను పంచుకున్నానన్నారు. కుటుంబ సభ్యులను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న వారి బాధను అర్థం చేసుకున్నానని తెలిపారు. ప్రభుత్వం వైపు నుండి.. వారికి తక్షణం అందాల్సిన, దీర్ఘ కాలికంలో చేయాల్సిన సహాయంపై అక్కడికక్కడే ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చానని వివరించారు.బాధితులను గుర్తించడం, తాత్కాలిక ఆశ్రయం, ఆహారం, ఇతర అవసరాలతోపాటు.. పసి

3 లో

## బనకచర్ల తమ వాదనతో ఏకీభవించిన కేంద్రం

హైదరాబాద్, జులై 01: ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాలు బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నాయని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. మంగళవారం ప్రజా భవన్‌లో బనకచర్లపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదిలో ఏపీకి ఎక్కువ నీళ్లు ఇచ్చేందుకు గత ప్రభుత్వం ఒప్పుకొని తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు.గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రయత్నాలు మొదలయ్యాయిని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా తమ ప్రభుత్వంపై



దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. అయితే బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు తాము చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. తమ వాదనతో కేంద్రం ఏకీభవించిందని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం పంపిన బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిందని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.

## బీఆర్ఎస్ పునరుజ్జీవనం కోసం తాపత్రయపడుతోంది

హైదరాబాద్, జులై 01: గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అబద్ధాలు చెప్పడం వల్లే అధికారాన్ని కోల్పోయారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారని ఎద్దేవా చేశారు. అనంతరం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆ పార్టీకి అభ్యర్థులే దొరకలేదని రేవంత్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బీఆర్ఎస్ పునరుజ్జీవనం కోసం ఆ పార్టీ నేతలు తాపత్రయ పడుతున్నారని పేర్కొన్నారు. అందుకోసమే నీళ్ల సెంటిమెంట్‌ను వాడుకోవాలని చూస్తున్నారంటూ రేవంత్ రెడ్డి మండిపడ్డారు.మంగళవారం నాడు హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. నీళ్ల సెంటిమెంటే బీఆర్ఎస్ పార్టీని బతికిస్తోందని ఆ పార్టీ నేతలే అనుకుంటున్నారని అన్నారు. అందుకోసం పక్క రాష్ట్ర సీఎం చంద్రబాబుతోపాటు తెలంగాణ ప్రభుత్వాన్నీ భూతాలుగా చూపుతున్నారంటూ బీఆర్ఎస్ నేతలపై ధ్వజమెత్తారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌లో కూర్చొని క్షుద్రపూజలు చేసినట్లుగా ఆలోచిస్తున్నారని మండిపడ్డారు. క్షుద్ర పూజలు చేసే ఫామ్ హౌస్ నాయకుడి పార్టీకి జీవనాధారం ఇదొక్కటే అనుకుంటున్నారన్నారు. అందుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు.తెలంగాణ ప్రజల నీటి హక్కులను కాపాడాల్సి ఉందన్నారు రేవంత్ రెడ్డి. నీటితో తెలంగాణ ప్రజలకు అనుబంధం ఉందని గుర్తుచేశారు. నీళ్ల విషయంలో అందరిదీ ఏకాభిప్రాయమేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు తీసుకున్న నిర్ణయాలు తెలంగాణకు శాపంగా మారాయన్నారు. నీళ్లలో జరిగిన అన్యాయమే ప్రత్యేక రాష్ట్ర సాధనకు పునాది అయ్యిందని గుర్తు చేశారు. తెలంగాణ జలాల విషయంలో రాజీ పడేది లేదని కుండబద్దలు కొట్టారు సీఎం. నీళ్ల కోసం సాంకేతికంగా, రాజకీయంగా, న్యాయపరంగా పోరాడతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో నీటి పారుదల శాఖను కేసీఆర్, హరీష్‌రావు చూశారని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ నీటి హక్కులను వాళ్లు కాపాడతారని అంతా భావించారని.. కానీ వాళ్లే



రాష్ట్రానికి నష్టం చేశారంటూ నిప్పులు చెరిగారు. గత ప్రభుత్వంలో నీటి హక్కుల కోసం చర్యలు తీసుకోలేదన్నారు. దీంతో గత ప్రభుత్వ నిర్ణయాలు మనకు గుదిబండగా మారాయని వివరించారు. కృష్ణా నదీ పరివాహక ప్రాజెక్టులను గత ప్రభుత్వం పూర్తి చేయలేదని గుర్తు చేశారు. కృష్ణా జలాల్లో ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీలు కేటాయించారన్నారు. ఈ 811 టీఎంసీల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని 2015లో నాటి సీఎం కేసీఆర్ సంతకం చేశారని వివరించారు.

## పాశమైలారం ఘటన దురదృష్టకరం



సంగారెడ్డి, జులై 01: పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో పేలుడు ఘటన చాలా దురదృష్టకరమైన సంఘటన అని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు 48 మంది మృతదేహాలు సంఘటన స్థలంలో లభ్యమయ్యాయని చెప్పారు. ఇంకా 11 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉందన్నారు. సహాయక

3 లో

# బివి పట్టాభిరామ్ కన్నుమూత..!

యువతకు లెక్కకుమించి మోటివేషన్ స్పీచ్‌లు ఇచ్చారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత కోసం ఆయన అహోరాత్రులు కష్టించారు. సానుకూల ఆలోచనలను రేకెత్తించడానికి, ప్రేరేపించడానికి, జీవిత సవాళ్లను అధిగమించి ఉన్నతంగా ఎదగడం.. వంటి ఎన్నో అంశాలను సృజించి ఎంతో మందికి జీవితంపై ఆశలను చిగురింపజేశారు.డాక్టర్ పట్టాభి రామ్ భౌతికకాయాన్ని జూలై 2వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఖైరతాబాద్‌లోని ఆయన నివాసంలో సందర్శనార్థం ఉంచుతారు. ఆయన అంత్యక్రియలు జూలై 2వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు మహాప్రస్థానంలో జరుగుతాయి. పట్టాభిరామ్కు భార్య జయ, కొడుకు ప్రశాంత్ ఉన్నారు. కాగా బీవీ పట్టాభిరామ్ పూర్తి పేరు.. భావరాజు వేంకట పట్టాభిరామ్. ఆయన స్వస్థలం తూర్పుగోదావరి. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన రావ్ సాహెబ్ భావరాజు సత్యనారాయణ 15 మంది సంతానంలో ఒకరు. పట్టాభిరామ్ రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు, హిప్నాటిస్టు, మెజీషియన్‌గా మాత్రమేకాదు ఆయన నటుడు కూడా. తెలుగు, ఇంగ్లీషు, కన్నడ, తమిళ భాషల్లో ఎన్నో మోటివేషనల్ పుస్తకాలు రాశారు. దూరదర్శన్‌లో అనేక మేజిక్ షోలు ఇచ్చారు. 1990లలో పలు పత్రికలో 'బాలలకు బంగారుబాట', బాలజ్యోతి అనే బాలల పత్రికలో 'మాయావిజ్ఞానం' పేరిట వ్యాసాలు రాశారు. పట్టాభిరామ్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. ఆ తర్వాత సైకాలజీ, ఫిలాసఫీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్లలో డిగ్రీలు చేశారు. గైడెన్స్, కౌన్సిలింగ్, జర్నలిజంలో పీజీ డిప్లమా కోర్సులు సైతం చేశారు. మానసిక శాస్త్రం, ఫిలాసఫీ గైడెన్స్ కౌన్సెలింగ్, హిప్నోథెరపీలలో అమెరికా నుంచి పోస్ట్‌గ్రాడ్యుయేట్ పట్టా తీసుకున్నారు. వ్యక్తిత్వవికాసం, సెల్ఫ్ హిప్నాటిజం వంటి అంశాలపై భారత్‌తోపాటు అమెరికా, ఆస్ట్రేలియా, మలేషియా, థాయ్‌లాండ్, సింగపూర్, అరబ్ వంటి దేశవిదేశాల్లో వర్క్‌షాప్‌లు నిర్వహించారు. హిప్నోసిస్‌పై ఆయన చేసిన కృషికిగానూ 1983లో ఫ్లోరిడా యూనివర్సిటీ డాక్టరేట్ ఇచ్చి గౌరవించింది.

## బీఆర్ఎస్ పునరుజ్జీవనం కోసం తాపత్రయపడుతోంది: సీఎం రేవంత్ రెడ్డి..

అలాగే 68 శాతం జలాలు ఏపీకి కేటాయిస్తే తమకు ఏ అభ్యంతరం లేదనీ సంతకం చేశారన్నారు. 299 టీఎంసీలు సరిపోతాయని కేసీఆర్ తెలంగాణకు మరణశాసనం రాశారని మండిపడ్డారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్రం సైతం మొగ్గు చూపలేదన్నారు. ఏపీ పూర్తి చేసిన ప్రాజెక్టులకు నీటిని తరలించుకుపోతోందని చెప్పారు. ఉమ్మడి ఏపీలో రూ.38వేల కోట్లతో ప్రాణహిత –చేవెళ్లను చేపట్టారన్నారు.

ప్రాణహిత – చేవెళ్లను పక్కన పెట్టి ముఖ్యమంత్రిగా కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను చేపట్టారని వివరించారు. కమీషన్లకు కక్కుర్తిపడి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ధ్వజమెత్తారు. రూ.లక్ష కోట్లతో కట్టిన ప్రాజెక్టుతో 168 టీఎంసీలు మాత్రమే ఎత్తి పోశారని గుర్తు చేశారు. 168 టీఎంసీలు ఎత్తి పోసేందుకు రూ.7వేల కోట్ల కరెంట్ బిల్లు ఖర్చయిందని వివరించారు. ఎత్తి పోసిన 168 టీఎంసీల్లో మళ్లీ 112 టీఎంసీలు వృథాగా కిందకు వదిలారన్నారు. చచ్చిన పార్టీని బతికించుకునేందుకు మళ్లీ జలాల సెంటిమెంట్‌ను బీఆర్ఎస్ నేతలు ఎత్తుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఏపీని బూచిగా చూపి పార్టీని బతికించుకునేందుకు ఫామ్ హౌస్‌లో క్షుద్ర పూజలు చేశారని ఆరోపించారు. గత 10 ఏళ్లలో 220 టీఎంసీలకు మించి సద్వినియోగం చేసుకోలేదన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే మన నీటి హక్కులను సద్వినియోగం చేసుకునే వాళ్లమన్నారు. కృష్ణా జలాల హక్కుల కోసం కేసీఆర్ ఏనాడూ పోరాడలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## బిల్డింగ్ పెయింటింగ్ మేస్త్రీస్, వర్కర్స్ యూనియన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా గబ్బెట ఎల్లేష్

**కాజీపేట జులై 1( నమస్తే హైదరాబాద్) :**

కాజీపేట బిల్డింగ్ పెయింటింగ్ మేస్త్రీస్, వర్కర్స్ యూనియన్ ఎన్నికల్లో గత సంవత్సరం అధ్యక్షుడు గబ్బెట ఎల్లేష్ ని మళ్లీ ఈ సంవత్సరం కూడా ఏకగ్రీవంగా,అధ్యక్షుడిగా ఎన్నుకన్నారు. అధ్యక్ష పదవి కాలం ముగిసినందున,కొత్త అధ్యక్షుడు ఎన్నుకున్నారు. గతం లో అధ్యక్షుని యొక్క పనితనం యూనియన్ పట్ల అంకితభావం సంఘం పట్ల స్పష్టమైన అవగాహన ఎదుటివారికి సాయం చేయాలని సేవా తత్వం ,మరియు పనిలో చురుకుదనం అన్ని కలగసిన యువ అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు ముఖ్య





కారణాలు కొత్త యూనియన్ కమిటీ లో అధ్యక్షుడు గబ్బెట ఎల్లేష్ ను గౌరవ అధ్యక్షుని గా మైసరపు సిరిల్ లారెన్స్ సీనియర్ రాజకీయ నాయకుడు ప్రధాన కార్యదర్శిగా కనకం శివకుమార్ లనుశాలువాలతో సన్మానించారు. అనంతరం కొత్త లెటర్ పాడ్ పత్రికాముఖంగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు గబ్బెట ఎల్లేష్ మాట్లాడుతూ గత ఏడాది లాగే ఈసారి కూడా నా మీద నమ్మకం తో నన్ను ఎన్నుకున్నదుకు. కృతజ్ఞుడిని అని అందరికీ అన్ని విధాలుగా సహాయక సహకారాలు అందిస్త అని ప్రతి ఒక్కరికి లేబర్ కార్డు లు చేయిస్తా అని కార్మికుల అందరూ ఇన్స్యూరెన్స్ పాలసీ లు చేయించుకోవాలని అన్నారు.

ఈ యొక్క నూతన యూనియన్ లో
అధ్యక్షులు శ్రీ మైసారపు సిరిల్ లారెన్స్
సీనియర్ రాజకీయ నాయకులు
లీగల్ అడ్వాజర్, మైసారపు ప్రకాష్
ముఖ్య సలహాదారులు, అలిబిలి భిక్షపతి, ఐస్కె రాజు,ఇనుగాల సతీష్, బొల్లె శ్రీనివాస్
యూనియన్ అధ్యక్షులు
గబ్బెట ఎల్లేష్ ,ప్రధాన కార్యదర్శి, కనకం శివకుమార్ ,షేక్ జలీల్ అహ్మద్, కీర్తి సురేష్,
ఉపాధ్యక్షులు దార్ల రాజ్ కుమార్,సంద్ర లాజర్,ఆవారి లక్ష్మణ్ ,సదిరం భిక్షపతి
సంయుక్త కార్యదర్శులు ఇల్లందుల ఐలేష్
సిర్పపల్లి శ్రీనివాసరావు సిద్దంకి విల్సన్ రాజు
సింగారపు రమేష్ సాదినేని మల్లిఖార్జున స్వామి మంద రాజకుమార్ సిర్పి తిరుపతయ్య ,కనకం అనిల్ ,ఇనుగాల రాజు
గొర్రె దాసు
ఈ యొక్క నూతన కమిటీ కార్యక్రమంలో పెయింటర్లు మరియు వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్యుల సేవలు వెలకట్టలేనివి : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మదర్ సేవ సమితి ట్రస్ట్ ఛైర్మెన్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని వైద్యులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రాణాలను కాపాడే ప్రత్యక్ష దైవాలు డాక్టర్లు అని కొనియాడారు. కరోనా కాలంలో వైద్యుల సేవలు త్యాగపూరితమైనవని గుర్తు చేశారు. ప్రజారోగ్యం కోసం తమ కృషి మరింతగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాకేష్, డాక్టర్ ఉమాదీపిక, డాక్టర్ జోష్న, మదర్ సేవ సమితి ట్రస్ట్



ఛైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, సుభాష్, మహేష్ చారీ, తుకారాం, పెంటయ్య, గౌతమ్, కృష్ణ, షైబాజ్, ముంతాజ్ బేగం, మరియు ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాశమైలారం బాధితుల పరామర్శ..

బిడ్డలు ఉన్న వాళ్ల విషయంలో వారికి కావాల్సిన అవసరాలు.. ఎటువంటి లోటు లేకుండా ఏర్పాటు చేయాలని ఆదేశాలిచ్చానన్నారు. బాధిత కుటుంబాలు.. ఈ గాయం నుండి కోలుకుని తిరిగి జీవనం సాగించే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## పాశమైలారం ఘటన దురదృష్టకరం

చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి తెలిపారు. మంగళవారం సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారంలో ఘటన స్థలాన్ని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కొత్త అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావుతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సంస్థ ఫార్మా కంపెనీలకు రా మెటీరియల్ అందిస్తుందన్నారు. గతంలో సైతం ఒక పరిశ్రమలో షార్ట్ సర్క్యూట్ కారణంగా 11 మంది చనిపోయారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఉన్నతాధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేయాల్సి ఉందని ప్రభుత్వానికి ఆయన సూచించారు. పరిశ్రమల్లో తనిఖీలు, లంచాల కోసం జరుగుతున్నాయా..? లేక నామ్ కి వాస్తు ప్రకారం జరుగుతున్నాయా..? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు.ప్రమాద ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. పొట్ట కూటి కోసం వచ్చి.. ఇలా ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంతో 46 మంది చనిపోవటం చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. సిగాచి సంస్థలకు మరో మూడు పరిశ్రమలు ఉన్నాయని.. వాటిని సైతం తనిఖీ చేయాలన్నారు.ఈ ఘటనలో మృతి చెందిన వారి జాబితా వచ్చిన తర్వాత ఆ యా రాష్ట్రాల వారికి తమ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆచూకీ తెలియకుండా పోయిన వారి కోసం త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పరిశ్రమల ప్రాంతంలో కచ్చితంగా అంబులెన్స్ ఉండే విధానం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఆ క్రమంలో కేంద్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహకరిస్తామని స్పష్టం చేశారు.శిధిలాల కింద మృతదేహాల కోసం పోలీస్ జాగిలాలను వినియోగించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. చనిపోయిన కుటుంబ సభ్యులు సొంత రాష్ట్రాలకు వెళ్లిపోతానంటే వారికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఇది రాజకీయాలు చేసే సమయం కాదంటూ విలేకర్లు అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కాస్తా ఘాటుగా సమాధానమిచ్చారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బీరువా బహుకరించిన సోమేశ్



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రముఖ వ్యాపారవేత్త మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాపాక సోమేష్ మంగళవారం నాడు బీరువాతో పాటు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ కు అందజేశారు ఈ సందర్భంగా సోమేశ్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిరుపేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నందున తన వంతుగా కళాశాల అభివృద్ధిలో భాగంగా సహాయాన్ని అందించాన ని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్తదాన అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




**నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి)** మంగళవారం కూకట్ పల్లిలో గీతాంజలి స్కూల్ వారి ఆధ్వర్యంలో చిన్నారులచే నిర్వహించిన రక్తదాన అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరియు జూపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల నిండు ప్రాణాలును కాపాడటమే కాకుండా ఆరోగ్యానికి కూడా మంచిది అని ప్రతి ఒక్కరు కూడా రక్తదానంపై అవగాహన పెంచుకోవాలని అలాగే చిన్ననాటి నుంచి విద్యార్థులకు రక్తదానంపై అవగాహన పెంచుతున్న గీతాంజలి స్కూల్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభినందించారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ జూలై 1(నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో బుధవారం (02.07.25) ఘట్కేసర్ ఏ ఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, చందుపట్ల గూడ, ఏదులాబాద్, పోతురాజగూడ, కొత్తగూడ. మధ్యాహ్నం 14.00 నుండి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, చందుపట్ల గూడ అగ్రికల్చర్ ఏరియా, ఏదులాబాద్, పోతురాజగూడ, కొత్తగూడ. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

## డాక్టర్ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్లో బిస్కెట్లు పంపిణీ.



**ఘట్కేసర్ జూలై 1 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ హాస్పిటల్లో ఘట్కేసర్ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మమ్మద్ రఫీ ఆధ్వర్యంలో డాక్టర్ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలోని రోగులకు బిస్కెట్లు పంపిణీ చేసి, డాక్టర్లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సల్మాన్, యూత్ కాంగ్రెస్ 11 వార్డు అధ్యక్షుడు అబ్దుల్ సమీ, తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి

చౌటుప్పల్, జూలై 1 వివిధ రోగాలతో ప్రభుత్వాస్పత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్అక్తర్ అన్నారు. మంగళవారం యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను చైర్మన్ పరిశీలించారు. ఆస్పత్రిలోని మెడికల్, క్యాజువాలిటీ, ఐసీయూ, మెడిక ల్ కేర్, జనరల్ సర్జికల్ వార్డు, మెడికల్ స్టోర్, డయాలసిస్, ఎక్స్‌రే తదితర వార్డులను పరిశీలించి ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న ఆస్పత్రి భవన పనులను త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆస్పత్రిలో కావలసిన అన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూ చించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉ ంచాలని, ఆస్పత్రి నిర్వహణ తీరు సం తృప్తికరంగా ఉందన్నారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారిలో జీవన నాణ్యతను మెరుగుపరచడానికి పాలియేటివ్ కేర్ ద్వారా ఆసుపత్రిలో రోగుల కు మంచి సేవలు అందిస్తున్నారని, ఆస్పత్రికి రాలేని స్థితిలో ఉన్న వారికి సైతం వారి ఇంటి దగ్గర మెరుగైన వైద్యం అందించడం అభినందనీయమన్నా రు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని చైర్మన్‌ను ఆదేశించారు. తమ పరిశీలనలో గుర్తించిన అంశాలపై అవసరమైతే ప్రభుత్వానికి సూచనలు చే స్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్‌రెడ్డి, జిల్లా వైద్యాధికారి మనోహర్, ఆస్పత్రి సూపరింటెండెంట్ చిన్నా నాయక్, డిప్యూటీ డీఎంహెచ్‌వో య శోద, వైద్యులు అలివేలు, చింతకింది కాటంరాజు, అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు కు శుభాకాంక్షల వెల్లువ



**హైదరాబాద్,నమస్తే హైదరాబాద్:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన యన్.రాంచందర్ రావు కు తెలంగాణ బిజెపి ధార్మిక సెల్ కమిటీ తరపున వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి కి ఎన్. రాంచందర్ రావు చేసిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం గుర్తించి పార్టీ నాయకులు సమాలోచనతో సమన్వయపర్చి యన్.రాంచందర్ రావు నాయకత్వాన్ని బలపరుస్తూ ఈ నిర్ణయం తీసుకోవడం అందరికీ సంతోషదాయకమని,వారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతంఅవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యప్రకాష్ అన్నావజ్జుల ధార్మిక పరిషత్ తెలంగాణ రాష్ట్ర బిజెపి కన్వీనర్, బిజెపి సీనియర్ నాయకులు పాలకుర్తి శేషగిరిరావు లు ఎన్.రాంచందర్ రావు పై నమ్మకం ఉంచి బీజేపీ తెలంగాణ రాష్ట్ర బాధ్యతలు అప్పగించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు.ఇందులో రాంబాబు అశోక్, రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రాక సందర్భంగా బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలన

# జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి ( నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండల కేంద్రంలోతిరుమలగిరిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మంగళవారం తిరుమలగిరిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సభాస్థలి పరిశీలనలో భాగంగా వచ్చిన జిల్లా కలెక్టర్ తేజస్ ,జిల్లా ఎస్పీ నరసింహ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. బాలుర రేషన్షియల్ స్కూలు నందు పదవ తరగతి క్లాసును ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదవాలని ముందు ప్రణాళికతో అభ్యసించాలని లక్ష్యాన్ని చేరుకునే విధంగా ప్రణాళికను రూపొందించుకోవాలని కలెక్టర్ తెలిపారు. అందరూ బాగా చదువుకొని జిల్లాకు మంచి పేరు తేవాలని వచ్చే పదవ తరగతి పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమానం అందజేస్తానని కలెక్టర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నేను, ఎస్పీ ఇద్దరం గ్రామస్థాయి నుండి చదువుకొని ఈ స్థాయికి చేరుకున్నామని కలెక్టర్ తెలిపారు. బాగా చదువుకొని మంచి ఉద్యోగాలలో స్థిరపడితే మాకు ఆనందంగా ఉంటుందని తెలిపారు. అనంతరం పట్టణంలోని బహిరంగ సభ కొరకు సభాస్థలని పరిశీలించారు. ఈనెల 14వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉన్నందున మున్సిపల్ పరిధిలోని మాలిపురంలో స్థలాన్ని పరిశీలించారు, అక్కడనుండి తాసిల్దార్ కార్యాలయం పక్కన గల స్థలాన్ని వారు పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కొరకు అందరూ తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు డి ఆర్ డి ఓ వివి అప్పారావు ఆర్డిఓ వేణుమాధవ్రావు ,ఎంపీడీవో లాజర్ తాసిల్దార్ హరిప్రసాద్ డిఎస్పి ప్రసన్నకుమార్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నగదు వ్యాపారి హత్య కు సంబంధించిన హంతకులను పట్టుకున్న కాజీపేట పోలీసులు






**కాజీపేట్ జూలై 1 నమస్తే హైదరాబాద్** కాజీపేట పట్టణం లోని రైల్వే క్వార్టర్స్ లో జూన్ 27. 2025 న జరిగిన వరంగల్ గిర్మాజీపేట ప్రాంతానికి చెందిన త్రిపురాది నవీన్ కుమార్ హత్య కేసును కాజీపేట పోలీసులు చేదించారు. దీనికి సంబంధించి విలేకరుల సమావేశం నిర్వహించిన కాజీపేట ఇన్స్పెక్టర్ వై సుధాకర్ రెడ్డి. ఈ సమావేశానికి హాజరైన కాజీపేట ఏసిపి పింగిలి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ గడ్డం ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి దక్షిణ మధ్య రైల్వే లోకో షెడ్ లో టెక్నీషియన్ గా ఉద్యోగం చేస్తూ ఉండేవాడు. ఇతనికి సన్నిహితంగా ఉండే గుండా రజిని అనే మహిళ రైల్వే లోకో షెడ్ లో సీనియర్ టెక్నీషియన్ గా పనిచేస్తుంది. వివరాల్లోకి వెళితే గడ్డం ప్రవీణ్ కుమార్ కి 2013 వ సంవత్సరంలో రేణుక అనే మహిళతో వివరం వివాహం జరిగింది వీరికి నిహన్ అనే బాబు కూడా ఉన్నాడు గడ్డం ప్రవీణ్ రేణుకల మధ్య తరచుగా అదరపు కట్నం కోసం గొడవలు జరుగుతుండేవి ఈ క్రమంలో 2018 వ సంవత్సరంలో తన నివాసంలో హత్య జరిగిన రైల్వే కోటర్స్ ఉరి వేసుకుని చనిపోవడం జరిగింది అప్పుడు కాజీపేట పోలీస్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా ప్రవీణ్ రజినీల మధ్య ఉన్న వివాహ వివాహేతర సంబంధమే ప్రవీణ్ భార్య రేణుక మరణానికి కారణమని గడ్డం ప్రవీణ్, గడ్డం రజిని మీద వరకట్న వేధింపుల కేసు నమోదయ్ జైలుకు వెళ్లడం జరిగింది. ఈ క్రమంలో జైలు శిక్ష అనుభవిస్తున్న గడ్డం ప్రవీణ్ కు ఇతర నేరస్తులతో పరిచయాలు ఏర్పడి జైలు నుండి బయటకి వచ్చిన తర్వాత గుండ రజినీ, జైల్లో పరిచయమైన వ్యక్తుల తో కలిసి పెద్దపల్లి జిల్లా బసంత్ నగర్ లో ఇటిక బట్టి వ్యాపారస్తుడు నల్లూరి సిద్దయ్య ను అపహరించి వాళ్ళ ఇంట్లో వాళ్ల నుండి ఎనిమిది లక్షల రూపాయలు వసూలు చేయగా వసంత్ నగర్ పోలీసులు పట్టుకుని కిడ్నాప్ కేసు నమోదు చేయడం జరిగింది. ప్రవీణ్, రజిని జైల్లో పరిచయమైన వ్యక్తులు కలిసి ఒక ముఠాగా ఏర్పడి సులభంగా డబ్బులు సంపాదించాలని దొంగ నోట్ల చలామణి చేశారు. ఈ క్రమంలో మడ్డవాడ పోలీస్టేషన్లో, పాలకుర్తి పోలీస్ స్టేషన్లో, సుబేదారి పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరిగింది. జైలు నుండి బయటకు వచ్చిన ప్రవీణ్ రజినీలు కలిసి 583/4 నెంబర్ గల రైల్వే ఓటర్స్ లో సహజీవనం చేస్తున్నారు. వీరిద్దరూ మద్యానికి బానిసై ఉద్యోగానికి సరిగా వెళ్లకపోవడం వల్ల బ్రతకడం కష్టంగా మారి వరంగల్ లోని గిర్మాజీపేట ప్రాంతానికి చెందిన ఫైనాన్స్ వ్యాపారి త్రిపురాధి నవీన్ కుమార్ అనే వ్యక్తి దగ్గర ఆరు నెలల క్రితం చిన్నగా అప్పు తీసుకుని దానికి తీర్చడం జరిగింది. ఇదే క్రమంలో మళ్లీ 4% వడ్డీకి 30 వేల రూపాయలు తీసుకున్నారు. ప్రతి నెల వడ్డీ ఇవ్వకుండా తప్పించుకుని తిరిగారు. డబ్బు ఇచ్చిన నవీన్ కుమార్ పూచి (షూరిటీ) ఉన్న వ్యక్తుల ద్వారా ఒత్తిడి తేవడం జరిగింది. ఈ క్రమంలో గడ్డం ప్రవీణ్ కుమార్ గుండా రజిని కలిసి వ్యూహం ప్రకారం నవీన్ కుమార్ కి ఫోన్ చేసి మొత్తం డబ్బులు ఇస్తాము అని వీరు ఉంటున్న 583/4.గల క్వార్టర్స్ కు పిలిపించుకొని తలుపులేసుకుని అతనిని బంధించి ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించమని లేదంటే చంపేస్తామని బెదిరించారు. నవీన్ కుమార్ డబ్బులు ఫోన్ పే ద్వారా పంపించకపోవడంతో ఆగ్రహించిన గడ్డం ప్రవీణ్ కుమార్ కూరగాయలు కోసే కత్తితో పొడిచాడు. గుండా రజిని అక్కడే ఉన్న కొబ్బరికాయలు కొట్టే బండరాయితో తలమీద బలంగా కొట్టడంతో వెంటనే నవీన్ కుమార్ అక్కడికక్కడే ప్రాణాలను విడవడం జరిగింది. చనిపోయిన త్రిపురాది నవీన్ కుమార్ ఒంటి మీద ఉన్న పులిగోరుతో ఉన్న బంగారపు లాకెట్ చైను, బంగారంతో చేసిన రుద్రాక్ష మాల, బంగారపు చేతి కడియం, 8 చేతి ఉ ంగరాలు తీసుకుని గడ్డం ప్రవీణ్ కుమార్ సొంత గ్రామమైన భువనగిరి జిల్లా మర్రిగూడెం గ్రామానికి గడ్డం రజిని ని పంపించాడు. కాగా, విశ్వాసనీయ సమాచారం మేరకు కాజీపేట మండలం కడిపికొండ బ్రిడ్జి దగ్గర వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులకు గడ్డం ప్రవీణ్ తారకపడ్డాడు పోలీసులను చూసి రాయల్ ఎన్ఫీల్డ్ ద్విచక్ర వాహనం మీద పారిపోతున్న గడ్డం ప్రవీణ్ ను కాజీపేట పోలీసులు వెంబడించి పట్టుకొని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి విచారించగా, గుండా రజనీతో కలిసి త్రిపురాదు నవీన్ కుమార్ ని హత్య చేసినట్లు ఒప్పుకోవడం జరిగింది. వెంటనే ప్రవీణ్ ని తీసుకొని హత్య చేసినటువంటి కోటర్స్ కి వెళ్ళిన పోలీసులు హత్యకు ఉపయోగించిన కూరగాయలు కోసే కత్తి బండరాయి మృతుడి ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మరియు గడ్డం ప్రవీణ్ కుమార్ ఇచ్చిన సమాచారం మేరకు మహిళా పోలీసులతో కలిసి భువనగిరి జిల్లా మర్రిగూడెం కు వెళ్లి గుండా రజిని నీ అదుపులోకి తీసుకొని ఎత్తుకెళ్లిన బంగారాన్ని స్వాధీనం చేసుకుని రాజిపేట పోలీస్ స్టేషన్కు తీసుకురావడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు వదిలేసి ఈజీ మనీ జలసాలకు అలవాటుపడ్డ వీరిపైన గతంలో 5 కేసులు నమోదయి ఉ న్నాయి. ఇది ఆరవ కేసు గనుక వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వీరిద్దరి మీద రౌడీషీట్లను నమోదు చేసి ప్రివెంటివ్ డిటెన్షన్ పీడీ యాక్ట్ కు ప్రపోజ్ చేస్తూ వీరిని కోర్టులో హాజరు పరిచయం జరిగిందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాజీపేట ఏసిపి పింగిలి ప్రతాప్ రెడ్డి, కాజీపేట ఇన్స్పెక్టర్ వై సుధాకర్ రెడ్డి, ఎస్సై వి నవీన్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఎస్ సర్వేశ్వర్, పిసీలు కే శ్రీనివాస్, సిహెచ్ శ్రీధర్, బి భాస్కర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి నల్లచెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్.

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):** పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కోట్ల రూపాయలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. పేద ప్రజలకు నష్టం కలిగించే ఎలాంటి చర్యలను ప్రభుత్వం తీసుకోదన్నారు. కూకట్ పల్లిలో ఉన్న నల్లచెరువులో కోట్ల రూపాయలతో ప్రభుత్వం ఇటీవల సుందరీకరణ పనులను చేపట్టింది. ఇక్కడ జరుగుతున్న పనుల తీరును రమేష్ స్థానిక నాయకులతో కలిసి మంగళవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా





ఆయన మాట్లాడుతూ నల్ల చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని వాకింగ్ ట్రాక్ జాగింగ్ ట్రాక్ గ్రీనరీ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఇక్కడ ఉన్న నాయకులు చెరువులు నాళాలు ఎఫ్ టి ఎల్ ప్రాంతాలను దొంగ డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేసి అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. 33 ఎకరాలు ఉన్న ఈ చెరువు ప్రస్తుతం చాలా వరకు కబ్జాకు గురైంది అన్నారు. భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ఉన్న చెరువునైనా కాపాడాలని ఉద్దేశంతో ఈ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఎఫ్ టి ఎల్ పరిధిలో ఎవరికైనా నిజంగా డాక్యుమెంట్స్ ఉంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. హైడ్రా కమిషనర్ గతంలో చెరువును పరిశీలించి కబ్జాకు గురైనట్లు ధ్రువీకరించారు. నియోజకవర్గ పరిధిలోని చెరువులను ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, %అంబఊ% నాయకులు, మైనారిటీ నాయకులు, %ం౩% సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల సుందరికరణ పనులను పరిశీలించిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని చెరువులను అభివృద్ధి చేస్తున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.సుందరికరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ, %×+ఖూ, ణఊఖీజ% బ్యాంక్ ల వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని నాయనమ్మ కుంట సుందరికరణ పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,ఇరిగేషన్ అధికారుల తో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు..అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు.సీఎస్ఆర్ ఫండ్స్ వల్ల స్వచ్ఛమైన మంచినీటి చెరువుగా మారనుందని తెలిపారు.నెక్సస్ సెలెక్ట్ మాల్స్ అధికారులు మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువులను సంరక్షిస్తామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు డీఈ నళిని , ఏఈ పావని ఐటీ సంస్థ ప్రతినిధులు రామ్ బొట్ట, , కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు లో పాల్గొన్నారు.

# వరల్డ్ బుక్ రికార్డు సాధించిన వేదార్థ్ వడ్లూరిని అభినందించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**హనుమకొండ జూలై 1 నమస్తే హైదరాబాద్** చిన్న వయసులోనే రచయితగా వరల్డ్ బుక్ రికార్డు సాధించిన వేదార్థ్ వడ్లూరిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అభినందించారు. కరీంనగర్, హుజురాబాద్ కు చెందిన వేదార్థ్ వడ్లూరి 143 పేజీల స్కోరాబ్: లస్ట్ ఇస్ లవ్ పుస్తకాన్ని రచించి వరల్డ్ బుక్ రికార్డు సాధించారు. మంగళవారం హన్మకొండ ఎంపీ క్యాంపు కార్యాలయంలో వరల్డ్ బుక్ రికార్డు సాధించిన వేదార్థ్ వడ్లూరిని ఎంపీ డా.కడియం కావ్య శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. చిన్న వయస్సులోనే, వేదార్త్ అసాధారణమైన కవితా ప్రతిభను ప్రదర్శించి, ప్రేమ యొక్క సారాన్ని సంగ్రహించి రాయడం గొప్ప విషయం అన్నారు. అతని రచన భావోద్వేగాలు, మానవ సంబంధాల అందాన్ని అన్వేషిస్తుందన్నారు. వేదార్త్ భాషపై పాండిత్యం మరియు పదాలు పాఠకులను మంత్రముగ్ధులను చేస్తుందన్నారు. ఇది ఔత్సాహిక కవులు మరియు రచయితలకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. జీవితంలో ఇంత చిన్న దశలో కవిత్వం పట్ల వేదార్త్ కు ఉన్న అంకితభావం అతనికి ఇంతటి గుర్తింపును సంపాదించిపెట్టిందని తెలిపారు. భవిష్యత్తులో గొప్ప రచయితగా మరింత పేరు ప్రఖ్యాతలు సాధించాలని వేదార్త్ ను ఎంపీ డా.కడియం కావ్య ప్రోత్సహించారు.




# బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోలేపాక శ్రీధర్ ను నియమించిన అధ్యక్షులు బస్కె నాగరాజు







**కాజిపేట్ జూలై 1 నమస్తే హైదరాబాద్** పోలేపాక శ్రీధర్ మాట్లాడుతు నా మీద ఉంచి నాకు ఈ పదవి ఇచ్చిన అధ్యక్షులకు ఉపాధ్యక్షులకు ఇన్చార్జిలకు ధన్యవాదాలు తెలుపుతూ మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకోవడంలో నిబద్ధతతో పని చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వనం మహేందర్,జిల్లా ఇంచార్జ్ జన్ను అనిల్ కుమార్, వరంగల్ తూర్పు నియోజకవర్గ అధ్యక్షలు పోలేపాక లోకేష్ ,వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ మరుపట్ల నవీన్ కాజీపేట మండల అధ్యక్షులు చిట్యాల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి చిట్యాల జోసెఫ్ పాల్గొన్నారు

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం




**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, హైదరాబాదు డాక్టర్స్ ఫోరం సంయుక్తంగా హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలోని ఎర్త్ అండ్ స్పేస్ సైన్స్ విభాగపు కాన్ఫరెన్స్ హాలులో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ %దీ. జ%. రాయ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ ఉపకులపతి ఆచార్య %దీ. జీ%. రావు, డాక్టర్ రవి ఆంద్ర్యూస్, అపోలో హాస్పిటల్ నెఫ్రాలజీ విభాగాధిపతులు హాజరై మాట్లాడుతూ మన దేశంలో 1991జూలై 1వ తేదీ నుండి భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం %దీ. జ%. రాయ్ జన్మదినాన్ని ఒక ప్రత్యేకమైన నినాదంతో వైద్యుల దినోత్సవంగా నిర్వహిస్తుందన్నారు. ఈ సంవత్సరం నినాదం ముసుగు ధరించి సంరక్షకులను కాపాడండి అని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ప్రజల జీవితాలకు, సమాజాలకు వైద్యులు చేసే అమూల్యమైన సేవలను గుర్తించి కృతజ్ఞతలు చెప్పడమేనని అన్నారు.ఈ సందర్భంగా ఆరోగ్య సంరక్షణపై అనేక సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి చుట్టు ప్రక్కల ఉన్న వివిధ ప్రభుత్వ, ప్రయివేటు హాస్పిటల్స్ లో పనిచేస్తున్న 35 మంది వైద్యులకు డాక్టర్ %దీ. జ%. రాయ్ పురస్కారాలు అందజేశారు. షేక్ హమీద్ పటేల్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ దివేష్ నిగమ్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్, హైదరాబాదు డాక్టర్స్ ఫోరం కన్వీనర్ డాక్టర్ కెప్టెన్ రవీంద్రకుమార్, ప్రొఫెసర్ చక్రవర్తి, డాక్టర్ రాజేష్ రెడ్డి (సిటిజన్ హాస్పిటల్), యూనివర్శిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది, వివిధ హాస్పిటల్స్ ప్రతినిధులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, విజయలక్ష్మి, జనార్ధన్, %జష్ట్ర%. వెంకటేశ్వరరావు, %+. ఎ%. రావు, శివరామకృష్ణ, బాలరాజు, ఉమా చంద్రశేఖర్, వాణి సాంబశివరావు, %బా%. వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనలను వెనక్కి పంపిన కేంద్రం.

బనకచర్ల ప్రాజెక్ట్‌తో తమ రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జలశక్తి శాఖకు చేసిన ఫిర్యాదుల ప్రభావం కనిపిస్తోంది. పోలవరం %-% బనకచర్ల ప్రాజెక్ట్‌కు ప్రస్తుత దశలో పర్యావరణ అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్ట్‌పై పలు సందేహాలు ఉన్నాయని వెల్లడించింది. ఈ నేపథ్యంలో బనకచర్ల ప్రాజెక్ట్‌కు ఇప్పుడే అనుమతులు ఇవ్వలేమని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్‌పై ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనను కేంద్ర పర్యావరణ నిపుణుల మదింపు కమిటీ వెనక్కి పంపింది. అంతే కాకుండా ఏపీ ప్రభుత్వానికి మూడు కీలక సూచనలు చేసింది. 1. ప్రాజెక్టు ప్రతిపాదకులు (%ౡా%) కేంద్ర జల సంఘం (%జఔజ%) సహాయంతో వరద నీటి లభ్యతపై సమగ్ర అధ్యయనం చేయాలి. 2. గోదావరి నదీ జలాల వివాద పరిష్కార ట్రిబ్యునల్ అవార్డ్1980కి విరుద్ధంగా ఉందన్న ఆరోపణలను పరిగణనలోకి తీసుకోవాలి. 3. టెర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్ (%ఝా=% ) తయారీకి ముందు రాష్ట్రాల మధ్య జల పంపిణీపై క్లారిటీ కోసం కేంద్ర జల కమిషన్ అనుమతి తీసుకోవాలని కేంద్ర పర్యావరణ నిపుణుల మదింపు కమిటీ తెలిపింది.

## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డాక్టర్స్ ని ఘనంగా సన్మానించిన సుధీర్ కుమార్





**నమస్తే హైదరాబాద్ :** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రభాకర్ ని, బీడీ కార్మిక సంక్షేమ శాఖ మెడికల్ ఆఫీసర్ నిఖిలతో పాటు ఇతర వైద్యులను సామాజిక సేవా కార్యకర్త గంగదారి సుధీర్ కుమార్ వైద్యులను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరి ప్రాణాలను కాపాడడానికి, ప్రజల ఆరోగ్యాలని ఎల్లప్పుడూ కాపాడేందుకు ఎంతోగానో శ్రమించేది వైద్యులే అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ దూడల సాగర్ గౌడ్, మైల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద వంద రోజుల ప్రణాళిక "!



**నమస్తే హైదరాబాద్ :** నేడు అనగా తేదీ 01/072025 మంగళవారం రోజున మధ్యాహ్నం శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నివాసులతో సమస్యలపై చర్చించుటకు సమావేశం నిర్వహించారు

కార్యక్రమంలో వంద రోజుల ప్రణాళిక భాగంగా తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట హెూంకంపోస్టింగ్ మొదలగు విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు, తదుపరి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ డ్రగ్స్ గంజాయి వంటి మాదకద్రవ్యాల నిషేధంపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు ,

ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ యోగేష్ , సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ , జిహెచ్ఎంసి 2%ఎప్త్రన% ఎఇ రామకృష్ణ , మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, పోలీస్ శాఖ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు,

## తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రాంచందర్ రావు -ఆకుల శ్రీ వాణి నుండి అభినందనలు.



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన న్యాయవాది ఎన్.రాంచందర్ రావుకి హృదయపూర్వక అభినందనలు!భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు అంకితమై, నిస్వార్థంగా, అవిశ్రాంతంగా పనిచేస్తూ ప్రజల మద్దతు సాధించిన ఎన్.రాంచందర్ రావు కి ఈ పదవి దక్కడం అత్యంత గర్వకారణం.ఈ సందర్భంగా పార్టీ కోసం నిస్వార్థంగా సేవలందిస్తున్న సరూర్నగర్ కార్పొరేటర్ శ్రీమతి ఆకుల వాణి ని ప్రత్యేకంగా అభినందించాలి.ఆమె కృషి, క్రమశిక్షణ, ప్రజలతో నిత్యం ఉండి వారి సమస్యల పరిష్కారానికి అంకితమైన విధానం %-% బీజేపీ వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది.ఈ నాయకఆత్వంలో రాబోయే 2028 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని మా విశ్వాసం.శుభాకాంక్షలతో ఆకుల శ్రీ వాణి కార్పొరేటర్ %-% సరూర్నగర్ డివిజన్భారతీయ జనతా పార్టీ.

## బిఆర్ఎస్ ఉద్యమశక్తిని చూపెడతాం... తెలంగాణను నిలబెడతాం

**కెసిఆర్ ఫ్యామిలీ బిఆర్ఎస్ పార్టీ జోలికొస్తే తరిమికొడతాం**
**గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పూలపల్లి పృథ్వీరాజ్**



కేసీఆర్ ఫ్యామిలీ, బీఆర్ఎస్ పార్టీ జోలికొస్తే తరిమికొడతాం అన్నారు

**నమస్తే హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పూలపల్లి పృథ్వీరాజ్ మాట్లాడుతూ....మీడియా బ్లేమ్ గేమ్, జర్నలిజం ముసుగులో బ్రోకరిజం
తెలంగాణ ఆత్మ గౌరవాన్నే సవాల్ చేసేలా విషపు రాతలు
ఆంధ్రా పత్రికలు, టీవీల టార్గెట్ బీఆర్ఎస్ కేసీఆర్ ఫ్యామిలీ
ఎల్లో మీడియా గేమ్ షోకు రేవంత్ ,చంద్రబాబులే స్పాన్సర్స్
తెలంగాణ విధ్వంసానిక రేవంత్ రెడ్డి, చంద్రబాబుల జాయింట్ ఆపరేషన్
పచ్చ మీడియా ,బీజేపీలు కూడా తెలంగాణ వ్యతిరేక కుట్రలో భాగస్వాములే
రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేకనే కేటీఆర్ పై దుష్ప్రచారం
కేటీఆర్ ప్రతిష్టను దెబ్బ తీసేలా ఆంధ్రోళ్ల పేపర్లు, టీవీల్లో పచ్చి అబద్ధాలు
అన్నం పెడుతున్న పురిటి గడ్డకే సున్నం పెడుతున్న కాంగ్రెస్ రాక్షస సంతతి
తెలంగాణకు భస్మాసుర హస్తం, ఆంధ్రాకు అభయ హస్తం
బీఆర్ఎస్ ఉద్యమశక్తిని చూపెడతాం, తెలంగాణను నిలబెడతాం

## ఎమ్మెల్యేను కలిసిన ట్రస్మా జిల్లా కమిటీ



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రికగ్నైజెడ్ స్కూల్ మేనేజ్మెంట్/ నూతనంగా ఎన్నికైన యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నీ మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు.

జూలై రెండో శనివారం భువనగిరిలో నిర్వహించనున్న విద్యా సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కోరారు.అనంతరం

జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శాసనసభ్యులు అనిల్ కుమార్ ని సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మెరుగు మధు, జిల్లా అధ్యక్షులు పాలకూర వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు,కోశాధికారి పాండు,సలహా దారులు రంగా రావు, పట్టణ అధ్యక్షులు కాటా చిన్నప్ప,వివిధ పాఠశాల కరెస్పాండంట్ లు సింగన బోయిన సత్యనారాయణ, పూర్ణచందర్, కసుల వెంకన్న , చిన్నన్ సురేష్, తోటకూర యాదయ్య పోచంపల్లి చారి, తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కరెంట్ కష్టాలు

**కమర్షియల్ మీటర్ల డీడీ లు తీయాలని అంటున్న విద్యుత్ అధికారులు**
**డొమెస్టిక్ మీటర్ల సాంక్షన్ ఇవ్వాలని లబ్దిదారుల డిమాండ**






ఇందిరమ్మ ఇళ్లు

**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పేదలకు ఊరట కల్గిస్తుంది. పేదల స్వంత ఇంటి కలను నిజం చేయడానికి, స్వంత స్థలాలు కల్గి ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఉచితంగా అందించి సుమారు 60 గజాల స్థలంలో ఒక హాల్, వంటగది, మరియు బెడ్రూం అటాచ్డ్ బాత్ రూం నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. రాష్ట్రంలో పేదరికంతో పూరి గుడిసెల్లో, రేకుల షెడ్డుల్లో, చాలా కాలంగా కిరాయి ఇండ్లల్లో ఉంటున్న వారిని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులుగా గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల సంక్షేమ పథకాన్ని అందిస్తుంది. అధికారులు గుర్తించిన చాలా మంది లబ్ధిదారులు ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్దిదారులు గృహ విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ మీటర్ల కోసం అధికారులను సంప్రదిస్తే విద్యుత్ శాఖ అధికారులు కమర్షియల్ మీటర్లు తీసుకోవాలని అంటున్నారు. అందుకు ఒక్క కమర్షియల్ మీటర్లు సాంక్షన్ కొరకు రూ 4050/(ఇంటి స్థలం కొనుగోలు డాక్యుమెంట్స్ ఉంటే) ఒకవేళ ఇంటి స్థలానికి సంబంధించి నోటరీ డాక్యుమెంట్స్ ఉంటే రూ 7250/ డీడీ తీయాలని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు గృహ అవసరాల కోసం ఇంటి స్థలానికి సంబంధించి కొనుగోలు డాక్యుమెంట్స్ ఉంటే రూ 2825/, ఇంటి స్థలానికి సంబంధించి నోటరీ డాక్యుమెంట్స్ ఉంటే రూ 3650/ రూపాయల డీడీ చెల్లించాల్సి ఉంది. కానీ విద్యుత్ శాఖ అధికారులు ధోరణి తో,ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు కొత్తగా కరెంట్ కష్టాలు వస్తున్నాయి. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి, ఇళ్లు లేని నిరుపేదలు నిర్మించుకునే ఇందిరమ్మ ఇళ్ళకు డొమెస్టిక్ మీటర్లు మంజూరు చేయాలని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు వేడుకుంటున్నారు.

గృహ అవసరాల మీటర్లు మాత్రమే ఇవ్వాలి
కొడారి వెంకటేష్ వినియోగదారుల సంఘం

ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు గృహ అవసరాల విద్యుత్ మీటర్లు మాత్రమే ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షుడు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును అందిస్తుంటే , మరోవైపు విద్యుత్ శాఖ అధికారులు ఇందిరమ్మ లబ్ధిదారులు కమర్షియల్ మీటర్లు తీసుకోవాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇట్టి విషయమై విద్యుత్ శాఖ అధికారుల ఆలోచన విరమించుకోవాలని, లేనిచో జిల్లా కలెక్టరేట్ ను ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులతో కలిసి విజ్ఞప్తి చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు గృహ అవసరాల విద్యుత్ ( డొమెస్టిక్) కేటగిరీ 1 కింద 2 కిలో వాట్ల విద్యుత్ ను ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణదారులకు సాంక్షన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్




నమస్తే హైదరాబాద్ : ఆలేరు మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల లో విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ జరుగుతుందని ప్రైవేట్ విద్యాసంస్థల్లో షూ బెల్టు పుస్తకాలు అమ్ముతున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్ డిమాండ్ చేశారు, మంగళవారం రోజున ఆలేరు మండల కేంద్రం లోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ విచ్చలవిడిగా జరుగుతుందని ప్రైవేట్ విద్యా సంస్థల్లో తల్లిదండ్రులతో సంప్రదించకుండా సమావేశం ఏర్పాటు చేయకుండా యజమాన్యమే సొంత నిర్ణయం తీసుకొని విచ్చలవిడిగా ఫీజులను తీసుకుంటున్నారని విద్యా సంవత్సరంలో షూస్,బెల్టు,దుస్తులు అమ్ముతూ వ్యాపారం కొనసాగిస్తున్నారని విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు మద్దెల సాయి గణేష్,మండల నాయకులు సాయి తేజ,కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెండ్ల సతీష్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

**-దళితుడైన బరిగెల సుధాకర్ కు న్యాయం చేయాలి!**
**-సతీష్ రెడ్డి పాస్ పోర్టు ను రద్దు చేయాలి!**
**-ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్!**

నమస్తే హైదరాబాద్ : 01/07/2025: ధర్మసాగర్ (హనుమకొండ) నిరుపేద దళిత మాదిగ సామాజిక వర్గానికి చెందిన బరిగెల సుధాకర్ భూమిని కబ్జా చేసిన భూకబ్జాదారుడైన రెండ్ల సతీష్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకొని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.ధర్మసాగర్ మంగళవారం మండలంలోని ధర్మపురం గ్రామంలో బరిగెల సుధాకర్ కు చెందిన కబ్జాకు గురైన భూమిని దళిత,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వారు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 382లో నిరుపేద దళితుడైన బర్గాల కుమారస్వామి పట్టాదారైనా గర్దాసు వెంకటమ్మ గారు నుండి ఆరు గంటల భూమిని విక్రయించాడని ఈ భూమిపై కన్నేసిన భూకబ్జాదారుడైనా రెండ్ల సతీష్ రెడ్డి తన తల్లి అయిన రెండ్ల కవిత పేరు మీద అక్రమంగా,తప్పుడు పత్రాలతో, దొంగతనంగా పట్టా చేసుకున్నాడని ఆరోపించారు.బాధితుడైన బరిగెల సుధాకర్ తనకు చెందిన భూమిలో ఇల్లు నిర్మించుకునే ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో అక్కడకు వెళ్లిన రెండ్ల సతీష్ రెడ్డి బాధితుడిని కులం పేరుతో దూషించి,చంపుతానని బెదిరించాడని అతని మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున దళిత, సామాజిక,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బాధితుడికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఏబీఎస్ అధ్యక్షుడు కలకోటి మహేందర్,డిబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్,జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకుడు మాదాసి సుదర్శన్ నాయకులు బరిగెల రాజు,సింగారపు యాదగిరి, మద్దెబోయిన వెంకటయ్య, అన్నందాసు దుర్గయ్య, ఓరుగంటి యాదగిరి,గర్దాస్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా బండమీది వెంకటేష్!"



నమస్తే హైదరాబాద్ : చేవెళ్ల నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షుడిగా బండమీది వెంకటేష్ నియమించారు , బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, చేతుల మీదుగా నియాక పత్రం తీసుకోవడం జరిగింది , నాపై నమ్మకంతో పదవి బాధ్యతలు ఇచ్చిన ఆర్ కృష్ణయ్య,కు కృతజ్ఞతలు తెలుపుతూ బిసిల హక్కులను కాపాడుతూ వారి అభ్యున్నతికై ఎల్లవేళలా పోరాడుతానని ఆయన తెలిపారు, ఇట్టి కార్యక్రమంలో మోకిలా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌండ్ర సత్యం, శ్రీనివాస్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు,

## ఇచ్చిన మాట నిలబెట్టుకొని నెరవేర్చాలి: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

### కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీలో మాజీ మంత్రి



నమస్తే హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కింద 31 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,"రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్నా, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైంది. ఎన్నికల సమయంలో ప్రజల చేతుల్లో తులం బంగారం చూపించిన కాంగ్రెస్ నాయకులు %-% ఇప్పుడు ఆ హామీ ఏమయ్యిందో చెప్పాలి. ఆనాటి ముఖ్యమంత్రి మేనమామ లాంఛనంగా లక్ష రూపాయల చెక్కులు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు లక్ష రూపాయి చెక్కుతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలి. నిబంధనల పేరుతో సామాన్య ప్రజల కలలు చెదగకూడదు," అని ఎమ్మెల్యే విమర్శించారు."రూపాయి రూపాయి దాచుకుని ఆడపిల్ల పెళ్లి చేసే తల్లిదండ్రులు ప్రభుత్వానికి ఎదురుచూస్తుంటే, వారిని నిరాశపరచడం దుర్మార్గం. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే, మాట నిలబెట్టుకోవడమే అసలైన పాలన," అని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు సురసాని సురేందర్ రెడ్డి,గంగాపురం లక్ష్మినర్సింహ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్,సీనియర్ నాయకుడు కాకి దశరథ ముదిరాజ్,ఎంపీటీసీ ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సురసాని రాజశేఖర్ రెడ్డి,ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు లచ్య నాయక్,నియోజకవర్గ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్ రెడ్డి,డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్,సురసాని శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచులు రామకృష్ణ రెడ్డి,శ్రీనివాన్,గోపాల్ రెడ్డి,నరేందర్ గౌడ్,చంద్రశేఖర్,భూపాల్ రెడ్డి,జంగయ్య,మస్కు బాబు,సదానంద్ గౌడ్,మాజీ ఎంపీటీసీలు ఇందిరా దేవేందర్,సురేష్, రాములు,మాజీ డైరెక్టర్లు ప్రకాష్ రెడ్డి,దేవీలాల్ నాయక్,పారిజాతం,యూత్ వింగ్ ,ఎస్సీ సెల్,సోషల్ మీడియా,మైనారిటీ,కార్మిక,స్పోర్ట్స్ విభాగం అధ్యక్షులు తాళ్ల కార్తీక్,సామయ్య,దీక్షిత్ రెడ్డి,మహ్మద్ ఆలీ,నవీన్ కుమార్,వెంకటేష్ పార్టీ నాయకులు సురసాని సుదర్శన్ రెడ్డి,శంకరి తిరుపతయ్య,తేజ నాయక్,అంజయ్య,వెంకటేష్ గౌడ్ ,నర్సింహా,రామకృష,ఉదయ్,హనుమంత్ రెడ్డి,కృష్ణ రెడ్డి,అశోక్,అరుణ్,గణేష్ గౌడ్,వినోద్ నాయక్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులను సన్మానించిన గంగాధరి సుధీర్ కుమార్



నమస్తే హైదరాబాద్ : జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యశాల సూపర్డెంట్ స్వప్న రాథోడ్, ఇతర వైద్యులను సామాజిక సేవా కార్యకర్త గంగాధరి సుధీర్ కుమార్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరి ప్రాణాలను కాపాడడానికి వైద్యులు చేస్తున్న సేవలు వెలకట్టలేని అని చెప్పారు. ప్రజల ఆరోగ్యాన్ని ఎల్లప్పుడూ కాపాడేందుకు ఎంతగానో శ్రమించే వైద్యులే ప్రత్యక్ష దైవాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రామకోటేశ్వరరావు, స్వప్న, సంతోష్, ఆరోగ్య మిత్ర కాటమయ్య గౌడ్, సీనియర్ పాత్రికేయులు దూడల సాగర్ గౌడ్, హాస్పటల్ సిబ్బంది గణేష్, ఊర్మిళ, ప్రమీల, లక్ష్మారెడ్డి, జయమ్మ, అనిత, శ్రావణ్, మైల నాగరాజు, కొలనుపాక మాజీ వార్డ్ మెంబర్ పుప్పాల మహేష్, తదితరులు పాల్గొన్నారు....

## అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమాలపై అవగాహన సదస్సు




నమస్తే హైదరాబాద్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ కేంద్రంలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం 10వ వార్డు లో తడి, పొడి చెత్తను వేరు చేయుటకు అవగాహన కల్పించడం జరిగింది.కొత్తగా ఇంటి నెంబర్లు విధించిన ఇండ్లకు భువన్ సర్వే చేయడం జరిగినది. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించినైనది. పారిశుద్ధ్యం, చెట్ల పెంపకం, సీజనల్ వ్యాధుల పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వాల్ పెయింటింగ్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించుట కోసం 11, 12 వార్డులో వాల్ పెయింటింగ్ ప్రారంభించడమైనది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, మేనేజర్ , వార్డ్ ఆఫీసర్లు, ఆర్పీలు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి



నమస్తే హైదరాబాద్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మంగళవారం పరిశీలించారు.సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పనులు శరవేగంగా నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని అన్నారు.ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు ప్రభుత్వం ఇచ్చిన నిర్ణీత సమయంలో లబ్ధిదారులు ఇళ్లు కట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## వెంటిలేటర్‌పై నటుడు ఫిష్ వెంకట్.

టాలీవుడ్ ప్రముఖ నటుడు ఫిష్ వెంకట్ మరోసారి తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ప్రస్తుతం ఆయన ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆరోగ్యం బాగా క్షీణించడంతో వెంటిలేటర్ పై ఉంచి నటుడికి చికిత్స అందిస్తున్నారు వైద్యులు. కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతోన్న ఫిష్ వెంకట్ కొన్ని నెలల క్రితమే డయాలసిస్ చికిత్స తీసుకున్నాడు. దీని తర్వాత బాగానే ఉన్న నటుడు ఇప్పుడు మరోసారి ఆస్పత్రిలో చేరారు. ప్రస్తుతం ఎవరినీ గుర్తు పట్టేలేనంతగా అనారోగ్యంతో బాధపడుతోన్న ఆయన వెంటిలేటర్ పై చికిత్స తీసుకుంటున్నాడు. ఇప్పటికే ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న ఫిష్ వెంకట్ ఫ్యామిలీ.. తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఎవరైనా దాతలు తమకు అండగా నిలవాలని ఆయన భార్య, కూతురు వేడుకుంటున్నారు. గతంలో చికిత్సకు డబ్బుల్లేక గాంధీ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న సంగతి తెలిసిందే. అయితే వెంకట్ పరిస్థితిని తెలుసుకున్న పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఆయనకు రూ. 2 లక్షల ఆర్థిక సాయం చేసి ఆదుకున్నారు. అయితే ఇప్పుడు ఫిష్ వెంకట్ ఆరోగ్యం మళ్లీ క్షీణించడంతో అతని కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ప్రస్తుతం ఫిష్ వెంకట్‌కు డయాలసిస్ చేస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. అతడున్న పరిస్థితుల్లో డయాలసిస్‌తో పాటు ట్రాన్స్‌ప్లాంటేషన్ కూడా అవసరమని వైద్యులు అంటున్నారు. కాగా కమెడియన్‌గా, విలన్‌గా నటించి తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరువయ్యారు ఫిష్ వెంకట్. ముఖ్యంగా జూనియర్ ఎన్టీఆర్ హీరోగా నటించిన ఆది చిత్రంలో ఆయన చెప్పిన తొడ గొట్టు చిన్న డైలాగ్ ను ఎవ్వరూ అంత త్వరగా మరిచిపోలేరు. అలాగే పవన్ కల్యాణ్ నటించిన గబ్బర్ సింగ్ సినిమాలోనూ తన కామెడీతో ఆడియెన్స్ ను కడుపుబ్బా నవ్వించాడు. దాదాపు వందకు పైగా చిత్రాల్లో, అందరూ స్టార్ హీరోలతో కలిసి నటించారు వెంకట్. అలాంటిది ఇప్పుడాయన దీన పరిస్థితిలో ఉండడాన్ని చూసి సినీ ప్రియులు జీర్ణించుకోలేకపోతున్నారు. తెలుగు హీరోలు వెంకట్ కు సాయం చేయాలని , అలాగే మా (మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ) కూడా ఫిష్ వెంకట్ ను అండగా నిలవాలని కోరుతున్నారు.



## రాత్రి సరిగ్గా నిద్రపట్టడం లేదా..? ఈ టీ తాగండి..



ప్రతి రోజు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచాలంటే.. మనం తినే ఆహారం, తీసుకునే ద్రావణాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఉదయం శక్తివంతమైన రోజు ప్రారంభం ఎలా అవసరమో, అదేలా రాత్రి శాంతంగా నిద్రపోవడం కూడా అంతే అవసరం. దీనిలో గ్రీన్ టీ సహజమైది. అలసిపోయిన రోజుకు ముగింపు ఇచ్చే ముందు రాత్రి పడుకునే సమయంలో ఒక కప్పు గ్రీన్ టీ తాగడం ద్వారా శరీరానికి విశ్రాంతి లభించడమే కాకుండా.. మనసు ప్రశాంతంగా మారుతుంది. ఇది ఆరోగ్యంపై ఎన్నో విధాలుగా ప్రభావం చూపుతుంది.ట్రెస్ రిలీఫ్

గ్రీన్ టీలో ఉండే ఎల్ థియనిన్ అనే ప్రకృతిలో సహజంగా లభించే అమైనో ఆమ్లం మెదడు శాంతియుత స్థితిలోకి రావడానికి దోహదపడుతుంది. ఇది మానసిక ఒత్తిడిని తగ్గిస్తూ ఆందోళనను నియంత్రించడంలో సహాయపడుతుంది. రాత్రిపూట ఇది తాగినవెంటనే నెమ్మదిగా మానసిక విశ్రాంతి కలుగుతుంది.

అధిక బరువుగ్రీన్ టీ జీవక్రియను మెరుగుపరిచే గుణాన్ని కలిగి ఉంది. రాత్రిపూట తాగినప్పుడు కూడా శరీరం కొవ్వు కాల్చే పనిని కొనసాగిస్తుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని కొవ్వు కణాలపై ప్రభావం చూపి తక్కువగా నిల్వ అయ్యేలా చేస్తాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం.. గ్రీన్ టీ కారణంగా జీవక్రియ వేగం 4 శాతం వరకు పెరుగుతుందని గుర్తించబడింది.గుండె ఆరోగ్యం

గ్రీన్ టీ తాగడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుందని హార్వర్డ్ విశ్వవిద్యాలయం నివేదించింది. ఇది రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి ఆరోగ్యకరమైన లిపిడ్ స్థాయిలను ప్రోత్సహిస్తుంది. జపాన్ లో జరిగిన ఒక అధ్యయనంలో రోజుకు ఐదు కప్పుల గ్రీన్ టీ తాగేవారికి గుండెపోటు, స్ట్రోక్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గాయని కనుగొన్నారు.

ప్రశాంతమైన నిద్రనిద్రలేమి ఈ రోజుల్లో చాలా మందిని వేధిస్తున్న సమస్య. దీనికి గ్రీన్ టీ ఒక సహజ నివారణగా ఉపయోగపడుతుంది. గ్రీన్ టీ శరీరానికి అవసరమైన విశ్రాంతిని అందిస్తుంది. ఇందులో ఉండే ఎల్ థియనిన్ హార్మోన్లను సమతుల్యం చేసి మెదడును ప్రశాంతమైన స్థితికి తీసుకువెళు తుంది. దీనివల్ల నిద్ర గాఢంగా, నిరాటంకంగా పడుతుంది.

చల్లటి వాతావరణంలో గ్రీన్ టీ తాగడం శరీరానికి హాయిగా ఉండే అనుభూతిని కలిగిస్తుంది. ముఖ్యంగా రాత్రి పడుకునే ముందు ఒక కప్పు గ్రీన్ టీ తీసుకోవడం ద్వారా శరీరానికి విశ్రాంతి, మానసిక ప్రశాంతత, జీవక్రియ పెంపు వంటి అనేక ప్రయోజనాలు లభిస్తాయి.

## సెల్ ఫోన్ ధరకే ఈవీ స్కూటర్..ప్రత్యేకతలు చూస్తే మతిపోతుందంతే..!



ప్రముఖ ఎలక్ట్రిక్ కంపెనీ కొమాకి తన కొత్త ఎక్స్ఆర్ఐ సిరీస్ మోపెడ్ ను విడుదల చేసింది. అనేక ప్రత్యేకతలు, ఆకట్టుకునే స్టైల్ తో దీన్ని రూపొందించింది. ముఖ్యంగా నగర ప్రజల అవసరాలకు అనుగుణంగా, పురుషులతో పాటు మహిళలు కూడా చాలా సులభంగా డ్రైవింగ్ చేసేలా తయారు చేశారు. రోజు వారీ పనులతో పాటు ఆఫీసుకు వెళ్లడానికి, సరదాగా తిరగడానికి కూడా చాలా వీలుగా ఉంటుంది. కొమాకి మోపెడ్ ధర తక్కువైనప్పటికీ అనేక ప్రత్యేకతలు, ఫీచర్లతో తయారు చేశారు. ముఖ్యంగా రేంజ్ (మైలేజీ) విషయంలో సూపర్ అని చెప్పవచ్చు. ఒక్కసారి పూర్తిస్థాయిలో చార్జి చేస్తే సుమారు 70 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. షాక్ అబ్సార్బింగ్ సస్పెన్షన్, హై గ్రిప్ టైర్లతో ఎలాంటి రోడ్లపై నైనా మోపెడ్ పరుగులు తీస్తుంది. దీనిలో రెండు సీట్లు ఉండడంలో ఇద్దరు చాలా సౌకర్యంగా ప్రయాణం చేయవచ్చు. ముందు భాగంలో బాస్కెట్ ఏర్పాటు చేశారు. కూరగాయలు, సరకులు తెచ్చుకోవడానికి బాగుంటుంది.నగరంలోని ట్రాఫిక్ రద్దీ, ఇరుకైన వీధుల్లో కొమాకి మోపెడ్ ను చాలా సులభంగా డ్రైవింగ్ చేయవచ్చు. దేశంతో అత్యంత తక్కువ ధరకే లభిస్తున్న తక్కువ వేగం కలిగిన ఎలక్ట్రిక్ మోపెడ్ ఇదే. మన దేశంలో రూ.29,999 (ఎక్స్ షోరూమ్) ధరకు అందుబాటులో ఉంది. దీనిలో ప్రత్యేకమైన రీజనరేటివ్ పవర్ సిస్టమ్ ఉంది. అంటే బ్యాటరీలో చార్జింగ్ అయిపోయిన తర్వాత కూడా ప్రయాణం చేయవచ్చు. కొమాకితో పాటు వివిధ బ్రాండ్లకు చెందిన ఎలక్ట్రిక్ మోపెడ్లు మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. ఈ వాహనాలకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో అనేక కంపెనీలు ఈ విభాగంలో తమ ఉత్పత్తులను విడుదల చేశాయి.

ఓలా గిగ్‌ఈ ఎలక్ట్రిక్ మోపెడ్ రూ.32,999 (ఎక్స్ షోరూమ్)కు అందుబాటులో ఉంది. గంటలకు గరిష్టంగా 25 కిలోమీటర్ల వేగంగా ప్రయాణం చేయవచ్చు. ఒక్కసారి పూర్తి స్థాయిలో చార్జి చేస్తే సుమారు 70 కిలోమీటర్ల వరకూ ప్రయాణం చేయవచ్చు. ఉజాస్ ఈగో ఎల్‌ఏ

ఉజాస్ ఈగో ఎల్‌ఏ ఎలక్ట్రిక్ మోపెడ్ రేంజ్ 60 నుంచి 75 కిలోమీటర్ల వరకూ ఉంటుంది. గంటకు గరిష్టంగా 25 కిలోమీటర్ల వేగంగా ప్రయాణం చేయవచ్చు. దీని ధర రూ.34,880 (ఎక్స్ షోరూమ్).

గ్రేటా హార్పర్ జెడ్ఎక్స్ సిరీస్-1 బ్యాటరీ ఎంపికను బట్టి ఈ మెపెడ్ రేంజ్ 60 నుంచి 100 కిలోమీటర్ల వరకూ ఉంటుంది. ధర రూ.41,999 (ఎక్స్ ఫోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. వేగం గంటకు 25 కిలోమీటర్లు.

హీరో ఎలక్ట్రిక్ ఫ్లాష్ ఎల్ఎక్స్ హీరో ఎలక్ట్రిక్ ఫ్లాష్ ఎల్ఎక్స్ మోపెడ్ రూ.59,640 (ఎక్స్ షోరూమ్)కు అందుబాటులో ఉంది. సింగిల్ చార్జితో 85 కిలోమీటర్ల వరకూ ప్రయాణం చేయవచ్చు. గంటకు గరిష్ట వేగం 25 కిలోమీటర్లు.

## 58 ఏళ్లుగా ఆడుతోన్న టీమిండియా ఎందుకు ఓడుతుందో తెలుసా?

జులై 2 నుంచి ఇంగ్లాండ్‌తో రెండవ టెస్ట్ మ్యాచ్ ప్రారంభమయ్యే ఎడ్జ్‌బాస్టన్‌కు టీమ్ ఇండియా కారవాన్ ఇప్పుడు చేరుకుంది. లీడ్స్‌లో జరిగిన చివరి టెస్ట్‌లో ఓడిపోయిన తర్వాత, ఎడ్జ్‌బాస్టన్‌లో విజయం టీమిండియాకు కీలకమైనదిగా మారింది. కానీ, అతిపెద్ద అడ్డంకి ఏమిటంటే ఇవి ఇంగ్లాండ్ మైదానాలు. ఇక్కడ టీమిండియాకు విజయం అందని ద్రాక్షలా మారింది. దీంతో ఎడ్జ్‌బాస్టన్ పేరు వింటేనే భారత జట్టు భయపడుతోంది. ఈ క్రమంలో ఎడ్జ్‌బాస్టన్‌లో తొలి టెస్ట్ విజయాన్ని నమోదు చేయడం ద్వారా టీమ్ ఇండియా చరిత్ర సృష్టిస్తుందా? ఎడ్జ్‌బాస్టన్‌లో టెస్ట్ గెలిచిన మొదటి ఆసియా జట్టు అవుతుందా? లేదా అనేది చూడాలి.ఎడ్జ్‌బాస్టన్‌లో టీమిండియా చరిత్ర..

ఎడ్జ్‌బాస్టన్ మైదానం చరిత్ర 153 సంవత్సరాల నాటిది. ఈ మైదానంలో టీం ఇండియా ఆడి 58 సంవత్సరాలు అయింది. 1967లో భారత్ ఇక్కడ తన తొలి టెస్ట్ మ్యాచ్ ఆడింది. అప్పటి నుంచి ఎడ్జ్‌బాస్టన్‌లో 8 టెస్టులు ఆడింది. అందులో 7 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్ డ్రా అయింది. ఎడ్జ్‌బాస్టన్‌లో టెస్టుల్లో ఇతర ఆసియా జట్ల పరిస్థితి కూడా టీమిండియా మాదిరిగానే ఉంది. అది పాకిస్తాన్ అయినా లేదా శ్రీలంక అయినా. పాకిస్తాన్ కూడా ఎడ్జ్‌బాస్టన్‌లో 8 టెస్టులు ఆడింది. అందులో 5 ఓడిపోయింది. 3 మ్యాచ్‌లను డ్రా చేసుకుంది. శ్రీలంక ఎడ్జ్‌బాస్టన్‌లో 2 టెస్టులు ఆడింది. రెండింటిలోనూ ఓడిపోయింది.ఎడ్జ్‌బాస్టన్‌లో ఇంగ్లాండ్ చరిత్ర..ఇక ఎడ్జ్‌బాస్టన్‌లో ఇంగ్లాండ్ రికార్డు ఎలా ఉందో ఓసారి చూద్దాం. ఆతిథ్య జట్టు ఎడ్జ్‌బాస్టన్‌లో విజయాలతో దూసుకెళ్తోంది. ఎడ్జ్‌బాస్టన్‌లో ఇంగ్లాండ్ 56 టెస్టులు ఆడింది. అందులో 30 గెలిచింది. అదే సమయంలో 11 మ్యాచ్‌ల్లో ఓటమి పాలైంది. ఇంగ్లాండ్ 15 మ్యాచ్‌లను డ్రా చేసుకుంది.ఎడ్జ్‌బాస్టన్ ప్రత్యేకత ఏమిటి? ఎడ్జ్‌బాస్టన్‌లో ముందుగా బౌలింగ్ చేసిన జట్టు రికార్డు అద్భుతంగా ఉంది. ఇక్కడి పిచ్ బ్యాటింగ్‌కు గొప్పగా ఉండటం వల్ల కావొచ్చు. దీని కారణంగా స్కోరును ఛేదించడం ఇక్కడ సులభం. సరళంగా చెప్పాలంటే, ఈ 153 ఏళ్ల నాటి మైదానంలో లక్ష్యాన్ని ఛేదించిన జట్టు అత్యధిక సార్లు గెలిచింది. టాస్ గెలిచి బౌలింగ్.. 1902, 2024 మధ్య ఎడ్జ్‌బాస్టన్ గణాంకాలను పరిశీలిస్తే, ముందుగా ఫీల్డింగ్ చేసిన జట్టు ఈ మైదానంలో ఎలా ఆధిపత్యం చెలాయించిందో మనం చూడొచ్చు. ఈ కాలంలో, ఇక్కడ ఆడిన 56 టెస్ట్‌లలో, ముందుగా బ్యాటింగ్ చేసిన జట్టు 18 సార్లు గెలిచింది. అయితే, 23 మ్యాచ్‌లలో, ముందుగా ఫీల్డింగ్ చేసిన జట్టు గెలిచింది. ఇప్పుడు ముందుగా ఫీల్డింగ్ చేయడం ద్వారా మ్యాచ్ గెలవడం గురించి మాట్లాడుతుంటే, ఎడ్జ్‌బాస్టన్‌లో టాస్ కీలక పాత్ర పోషిస్తుంది. భారత్ లేదా ఇంగ్లాండ్ ఏ జట్టు టాస్ గెలిచినా ముందుగా ఫీల్డింగ్ చేయడానికి ఇష్టపడతారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎడ్జ్‌బాస్టన్ పిచ్ విషయానికొస్తే, మొదటి ఇన్నింగ్స్‌లో ఫాస్ట్ బౌలర్లు ఆధిపత్యం చెలాయించగా, రెండవ ఇన్నింగ్స్‌లో స్పిన్నర్లు ఆధిపత్యం చెలాయించారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..